ప్రజాశక్తి

ఆదివారం 30 జులై 2023 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



వాగు పోరంబోకు భూమిలో అక్రమ నిర్మాణం

ఆక్రమణదారులను వదిలి..

పోరాట నాయకులపై కేసులా.?

4లో



కేక్ కట్ చేస్తున్న మంత్రి

జగన్ పాలనపై

ప్రజల్లో నమ్మకం మరింత పెరిగింది..

మంత్రి సురేష్

మెయిన్ 8లో

ఏకరూప పౌరస్మృతిపై

సెమినార్ జయప్రదం చేయండి

లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఏవి.పుల్లారావు

5లో





లోకేష్ పాదయాత్రకు భారీగా వచ్చిన జనం.. లోకేష్‌కు, గొట్టిపాటికి గజమాలతో స్వాగతం పలుకుతున్న అభిమానులు

అడుగడుగునా ఘన స్వాగతం

- అద్దంకిలోకి యువగళం నేత నారా లోకేష్
- ప్రజల నుంచి అపూర్వ స్పందన
- భారీగా తరలివచ్చిన అభిమానులు
- స్తంభించిన ట్రాఫిక్

ప్రజాశక్తి-అద్దంకి, మేదరమెట్ల

అద్దంకి నియోజకవర్గంలో నారా లోకేష్‌కు జనం నీరాజనం పలికారు. తిమ్మనపాలెం వద్ద ఎమ్మెల్యే గొట్టిపాటి ఘనస్వాగతం పలికారు. పెద్దఎత్తున పార్టీశ్రేణులు తరలివచ్చాయి. అనంతరం మేదరమెట్లలో భారీస్వాగతం పలికారు. చుట్టుపక్కల మండలాల నుంచి కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. బాణసంచా, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు. పార్టీశ్రేణులు భారీ ఎత్తున తరలిరావడంతో సుమారు నాలుగు కిలోమీటర్ల మేర రహదారి జనసంద్రంగా మారింది. జాతీయరహదారి స్తంభించింది. మేదరమెట్ల మొత్తం పసుపుమయమైంది. దారిపొడవునా వివిధ వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకుంటూ.. లోకేష్ ముందుకు సాగారు.

అద్దంకి నియోజకవర్గం, తిమ్మనపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. తమ గ్రామంలో ఎన్.హెచ్-16 ఇరువైపులా డివైడర్ లేకుండా మూతేశారన్నారు. గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలన్నారు. నారా లోకేష్ స్పందిస్తూ బీసీల సంక్షేమానికి ఖర్చు చేయాల్సిన రూ.75,760 కోట్ల సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించిన బిసి ద్రోహి జగన్ రెడ్డి అని తెలిపారు. కాంట్రాక్టర్లకు రూ.1.30 లక్షల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టడంతో దివాలాకోరు ప్రభుత్వాన్ని చూసి ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తిమ్మనపాలెం గ్రామస్తుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఇల్లు లేని ప్రతి పేదవాడికీ ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌రావు, 2లో

గ్రామాల్లో ఘనంగా మొహరం వేడుకలు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని తూర్పువీధి, మండలంలోని ఇడుపూరుతో పాటు పలు గ్రామాల్లో మొహరం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్ల చావిడి దగ్గర పీర్లకు నైవేద్యం, గంధం, కొబ్బరి గిన్నెలు, దట్టీలు, పూల దండలు సమర్పించి ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు. వేడుకల్లో భాగంగా పీర్ల చావిడిల వద్ద ఏర్పాటు చేసిన అగ్ని గుండాల్లో పీర్లను ఎత్తుకున్న వారు నిప్పుల్లో నడవడం ప్రజలను ఆకర్షించింది. మార్కాపురం పట్టణంలోని తూర్పు వీధిలో మొహరం వేడుకల సందర్భంగా శ్రీ చిన్న బాదుల్లా స్వామి, శ్రీ దస్తగిరి మస్తాన్వలి స్వామి పీర్లను కనక తప్పెట్లతో పాటు తీన్మార్ డ్రమ్స్‌తో ఊరేగింపు నిర్వహించారు.

యర్రగొండపాలెం : యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని వీరభద్రాపురం, కొలుకుల, మురారిపల్లి, బోయలపల్లి, గురిజేపల్లి తదితర గ్రామాల్లో శనివారం తెల్లవారుజామున పీర్ల పండుగ పెద్ద షరత్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని పీర్లచావిడ్ల వద్ద పీర్లు పట్టుకొని నిప్పుల గుండంలో నడిచి పలువురు తమ భక్తిని చాటుకున్నారు. ముందుగా ఆయా గ్రామాల్లో పీర్లను ఊరేగింపు నిర్వహించారు. మహిళలు పీర్లకు నీళ్లపోసి మొక్కులు తీర్చుకున్నారు.



యర్రగొండపాలెంలో పీర్లతో నిప్పులపై నడుస్తున్న దృశ్యం

పొదిలి : పొదిలిలో హిందూ ముస్లింల మత సామరస్యానికి చిహ్నమైన మొహరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పొదిలి పట్టణంలో గత నాలుగు రోజులుగా స్థానిక ప్రభుత్వ వైద్యశాల వద్ద పీర్లచావిడిలో పెద్దల సమక్షంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం సాయంత్రం పొదిలి పట్టణంలో పీర్లను ఊరేగింపుగా వీధుల్లో ప్రదర్శన చేశారు. అనంతరం పీర్లు పట్టుకొని నిప్పుల గుండంలో నడిచి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మతాల ప్రజలు పాల్గొని వేడుకలు తిలకించారు.



అవగాహన ర్యాలీలో పాల్గొన్న అటవీశాఖ సిబ్బంది

పులుల సంరక్షణపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా గిద్దలూరు అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పి.నరసింహారావు ఆదేశాలననుసరించి ఎఫ్ఆర్ఒ జీవన్‌కుమార్ తన సిబ్బందితో శనివారం దిగువమెట్ట గ్రామంలో పులుల సంరక్షణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దిగువమెట్ట అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మనోధైర్యంతో ముందుకు

ప్రజాశక్తి-చీరాల

రోగులు ప్రతి ఒక్కరూ మనోధైర్యంతో ముందుకు సాగడం వలన జీవితంలో రాణిస్తారని మాజీ మంత్రి, ఆశారేఖా మహిళా మండలి చీరాల ప్రాజెక్ట్ డైరక్టర్ జాగర్లమూడి లక్ష్మీపద్మావతి పేర్కొన్నారు. శనివారం కార్యాలయంలో హెచ్ఐవి రోగులకు నెలవారీ అందించే పౌష్టికాహార సరుకులు ఆమె అందించారు. సిబివో అధ్యక్షురాలు నాగేంద్రమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రతినిధులు మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడిన వారికి మెడిసిన్‌తో పాటు ఆత్మస్థైర్యంతో మరింత బలాన్ని పెంపొందించుకోవచ్చని వివరించారు. రెడ్డిమి నాగభూషణం ఆర్థిక సహకారంతో సరుకులు అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సంఘ పిఎం శ్రీనివాసరెడ్డి, పిడి శ్రీనివాసరెడ్డి, సిబివో సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగాల్లో రాణించాలంటే... నైపుణ్యం పెంచుకోవాలి

ప్రజాశక్తి-మార్కాపురం

ఇంజనీరింగ్ విద్యార్థులు ఉద్యోగాల్లో రాణించాలంటే నైపుణ్యం కూడా పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఇందిరా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, కాలుష్య నియంత్రణ మండలి బోర్డు సభ్యులు వెన్నా హనుమారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో “వర్క్‌షాప్” ముగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆటో క్యాడ్‌పై, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులకు క్లౌడ్ కంప్యూటింగ్‌పై గత ఆరు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నారు. ఈ ముగింపు కార్యక్రమానికి పొల్యూషన్ బోర్డ్ మెంబర్, కళాశాల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి, తర్లుపాడు జడ్‌పిటిసి వెన్నా ఇందిర ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. తమ కళాశాలలో విద్యార్థుల యొక్క నైపుణ్యాలు పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. శిక్షణ తరగుతులతో విద్యార్థులకు నైపుణ్యాలు మెరుగుపడతాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జయరామిరెడ్డి, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ కందుల రాజశేఖర్‌రెడ్డి, వివిధ విభాగాధిపతులు సురేంద్రారెడ్డి, సాయిబాబా, పుష్పలత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న వెన్నా హనుమారెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్, సంతనూతలపాడు నియోజకవర్గం ఇన్‌ఛార్జి బిఎన్.విజయ్ కుమార్, నూకసాని బాలాజీ, టిడిపి సీనియర్ నాయకులు దేవినేని ఉమామహేశ్వరరావు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే, కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, దామచర్ల సత్య, ఎంఎం కొండయ్య, గూడూరు ఎరిక్షన్‌బాబు, అద్దంకి నాయకులు మానం మురళీమోహన్‌దాస్, చిన్ని లక్ష్మీశ్రీనివాసరావు, బచ్చుల వాసు, చాగంటి గణపతి, మన్నెం ఏడుకొండలు, గుంజి హనుమంతరావు, చుండూరి మురళీసుధాకరరావు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నె

అడుగడుగునా ఘన స్వాగతం

రామారావు, మన్నె దుర్గారావు, కారుసాల గురుబాబు, కొట్టే రవీంద్ర, పంగులూరు మండల అధ్యక్షులు రావూరి రమేష్, మాజీ అధ్యక్షులు కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, కశ్యాపురం గ్రామ అధ్యక్షులు ధూళిపాళ్ల రాజేష్, సంతమాగులూరు మండల నాయకులు కొణికి గోవిందమ్మ, తేలప్రోలు రమేష్, నాగబోతు సుజాత, చేవూరి వాసురెడ్డి, గాడిపర్తి వెంకట్రావు, గమిడి కోటేశ్వరరావు, నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, బీసీ జనార్దన్‌రెడ్డి, వైవి సుబ్బారావు, కామేపల్లి శ్రీనివాసరావు, మండవ లావణ్య, పావని హరిఫా పాల్గొన్నారు

– శనివారం రాత్రికి లోకేష్ అద్దంకిలో మధురానగర్ సమీపంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక స్టాల్స్‌లో లోకేష్ బస చేయనున్నారు.

– నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆదివారం ఉదయం సమావేశం కానున్నారు.

– సాయంత్రం మూడు గంటల నుండి పాదయాత్ర ప్రారంభమవుతుంది. అద్దంకిలోని పాత బస్టాండ్ సెంటర్లో భారీ బహిరంగ సభలో లోకేష్ ప్రసంగించనున్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఈ సభకు హాజరుకానున్నారు.

సమాజ సేవలో భాగస్వామ్యం కావాలి

డాక్టర్ సుభాషిణి

ప్రజాశక్తి-చీరాల

సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి సుభాషిణి పేర్కొన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ క్షీరపురి ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ ఆదెళ్ల కృష్ణ, రమ్య, రచిత్, చైత్రల సహకారంతో శనివారం ఆసుపత్రిలోని బాలింతలు, రోగులకు పండ్లు, రొట్టెలు, పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ సేవలోనే నిజమైన ఆనందం ఉందని, సేవ చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆసుపత్రి అభివృద్ధికి క్లబ్‌ల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తోడ్పాటునందించాలన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు క్లబ్ ప్రతినిధులు, దాతలను ఆమె అభినందించారు. ప్రతి నెలా ఇటువంటి కార్యక్రమానికి బండారుపల్లి హేమంతకుమార్, అడ్డగడ మల్లికార్జునరావు, పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నన్నపనేని రామకృష్ణ, బాచిన నాగమల్లేశ్వరరావు, ట్రెజరర్ వంశీకృష్ణ, తాడివలస దేవరాజ్, రావి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



పండ్లు, రొట్టెలు అందజేస్తున్న దృశ్యం

భట్టిప్రోలులో ట్రాఫిక్ సమస్య జటిలం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల కేంద్రం భట్టిప్రోలులో రోజు రోజుకూ ట్రాఫిక్ సమస్య జటిలమవుతోంది. ప్రధాన రహదారిని ఆక్రమించి వ్యాపార దుకాణాలు రహదారి వద్దకు కట్టడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు తప్పుకునే అవకాశం లేక ఎక్కడ వాహనాలు అక్కడే నిలిచిపోతున్నాయి. కూరగాయల మార్కెట్ నుంచి స్టేట్ బ్యాంక్, చావలి సెంటర్ మీదుగా పాత కెఎస్‌కె కళాశాల వరకు ఈ ట్రాఫిక్ సమస్య నెలకొంది. ఎన్ని ప్రభుత్వాలు మారినా ట్రాఫిక్ సమస్యను నియంత్రించే నాథుడే లేడు. గత కాంగ్రెస్, టిడిపి పాలనలో రహదారి సర్వే చేసి ఆక్రమణలు తొలగించి రహదారిని విస్తరిస్తామని నాయకులు, ప్రజాప్రతినిధులు చెప్పిన మాటలు నీటిమూటలయ్యాయి. అదే రీతిలో గత ఏడాది వైసిపి పాలనలో నేటి మంత్రి



భట్టిప్రోలులో నిలిచిన వాహనాలు

మెరుగు నాగార్జున కూడా ఈ రహదారిని సర్వే చేయించారు. అద్దేపల్లి మసీదు సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు చేసిన సర్వేలో పాత కెఎస్‌కె కళాశాల నుంచి మార్కెట్ వరకు రహదారి ఆక్రమణకు గురైనట్లు అధికారులు గుర్తించారు. ఆ మేరకు మంత్రి నాగార్జునకు నివేదికలు సమర్పించారు. ఈ ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడతారని అందరూ భావించారు. కానీ మంత్రి చర్యలు కూడా నిరూపయోగమయ్యాయని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలాఉండగా స్టేట్ బ్యాంక్ ఎదురుగా మద్యం దుకాణం ఉండటంకూడా ట్రాఫిక్ అంతరాయనికి కారణంగా ఉంది. ట్రాఫిక్ సమస్య పత్రికలలో వచ్చినప్పుడు మాత్రమే పోలీసులు కూడా స్పందించి ఒకటి రెండు రోజులు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి ట్రాఫిక్‌పై చర్య చేపట్టటం తరువాత వదిలేయడంగా ఉందని ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

జగనన్న కాలనీల్లో కనీస వసతులు కరువు

ప్రజాశక్తి-బాపట్ల

జగనన్న కాలనీలో కనీస వసతులు కరువై లబ్ధిదారులు నరకం అనుభవిస్తున్నారని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గుంటుపల్లి తులసికుమారి ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ప్యాడిసన్ పేట జగనన్న కాలనీలో పార్టీ నాయకులతో కలిసి సందర్శించి బురదమైన రోడ్లపై ఆమె పర్యటించారు. జగనన్న కాలనీలను తీర్చిదిద్దామన్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఏమైందని ప్రశ్నించారు. జగనన్న కాలనీలో కనీస వసతులు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనసైనికులు, మహిళలు పాల్గొన్నారు.



రేపల్లెలో నీటి గుంతలో నిరసన

రేపల్లె: జగనన్న కాలనీల ఏర్పాటులో ప్రభుత్వం వైఫల్యం చెందిందని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ విమర్శించారు. పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ పిలుపు మేరకు, శనివారం జగనన్న కాలనీలను పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాలలో కాలనీని ఏర్పాటు చేసిన అధికారులు పేదలకు అవసరమైన సౌకర్యాలు కల్పించలేదన్నారు. కార్యక్రమంలో రేపల్లె పట్టణ జనసేన పార్టీ నాయకులు దేవగిరి శంకర్, బత్తుల మల్లి, పరిశా పవన్ కళ్యాణ్, తోట వెంకట్, మలిశెట్టి సాయి, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



బాపట్లలో జనసేన నిరసన

పరస్పర ఆరోపణలతో ప్రజా సమస్యలు పక్కదారి

ప్రజాశక్తి-పొదిలి

మార్కాపురం నియోజకవర్గంలో అధికార, ప్రతిపక్ష పార్టీల ఆరోపణలు ప్రత్యారోపణలతో ప్రజా సమస్యలు పక్కదారి పడుతున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ప్రజలకు అవసరమైన ముఖ్య సమస్యల్లో ఎవరూ పట్టించుకోవడంలేదని అపవాదులు వినిపిస్తున్నాయి. ఇటీవల నారా లోకేష్ ప్రజాగళం పాదయాత్ర తర్వాత నియోజకవర్గంలో అధికార వైసిపి, ప్రతిపక్ష టీడీపీ ఒకరిపై ఒకరు బురద జల్లుకుంటున్నారు. ఇరు పార్టీల నాయకులు ప్రజా సమస్యలు పట్టించుకోవడంలేదని అంటున్నారు. పొదిలి మండలంలో కొందరు వైసిపి నాయకులు ప్రభుత్వ పోరంబోకు భూమిని ఆక్రమించారని టిడిపి అంటోంది. ఈ తోపు పోరంబోకు భూమి సుమారు దశాబ్ద కాలం పైగా అధికార వైసిపి నాయకుల కనుసనల్లో ఉంది. అప్పటి కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఈ నాయకులు ఈ భూమిని తమ గుప్పిట్లో పెట్టుకుని ఆక్రమించుకున్నారని, గత పదిహేను సంవత్సరాల క్రితమే ఆరోపణలు ఉన్నాయి. దశాబ్ద కాలంగా అధికారం లేని వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో కొంత భూమిని వారికి పంచి మిగిలిన సుమారు 50 ఎకరాల భూమిని నాయకులు పంచుకున్నారని తెలుస్తోంది. కేవలం వీరి ఆక్రమణకు చట్టబద్ధత కోసం ఎమ్మెల్యే అమరావతి చుట్టూ పలు సార్లు ప్రదిక్షిణలు చేసిన విషయం విదితమే. ఇళ్లస్థలాల కోసం తోపు పోరంబోకు భూమిని బాగు చేయించేందుకు కోట్లాది రూపాయలు కేటాయించగా అందులో లక్షలాది రూపాయలు చేతులు మారినట్లు అప్పట్లో ఆరోపణలు వినిపించాయి. తరువాత పేదల పట్టాల కోసం దగ్గరుండి ప్లాట్లు వేసిన ఒక తాసిల్దార్‌ను చెప్పా పెట్టకుండా బదిలీ చేయించారు. తోపు పోరంబోకు భూమిని ఆక్రమించడం కోసమే ఇది జరిగిందనేది పరిశీలకుల అభిప్రాయం. తరువాత మార్కాపురం అడ్డరోడ్ వద్ద అసైన్మెంట్ భూమి విషయంలో కూడా అధికార పార్టీలో ఇద్దరు ప్రధాన నాయకుల మధ్య తీవ్ర విభేదాలు రచ్చకెక్కిన మాట వాస్తవమని అంటున్నారు. తరువాత ఈ నాయకులు సర్దుబాటు చేసుకుని అసైన్మెంట్ భూమిని చేతులు మార్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా నాయకుల అవసరానికి అధికారులు ఉపయోగించుకున్నారు తప్ప తమ సమస్యలపై దష్టి పెట్టలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇక పోలీస్, రెవెన్యూ, నగర పంచాయతీలతో పాటు విద్యుత్ శాఖ వంటి ప్రధానమైన శాఖల్లో అవినీతి రాజ్యమేలుతోంది. మేజర్ పంచాయతీ నుంచి నగర పంచాయతీగా మారిన తర్వాత పట్టణంలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది.

నివేశన స్థలాల పంపిణీకి లేఅవుట్ సిద్ధం

మూడు ఎకరాల విస్తీర్ణంలో 107 మంది లబ్ధిదారులకు అందజేతకు రంగం

ప్రజాశక్తి-వేటపాలెం

నివేశ స్థలాల పంపిణీకి లేఅవుట్ సిద్ధమైంది. లబ్ధిదారుల 20 ఏళ్లనాటి సొంతింటి కల తీరనున్నది. మండల పరిధిలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీ నాయునిపల్లి రెవెన్యూ గ్రామం లో సర్వే నెంబర్ 75/3లో సుమారు మూడు ఎకరాల్లో లేఅవుట్ సిద్ధం చేస్తున్నారు. ఈ లేఅవుట్ శరవేగంగా సిద్ధం చేయడానికి చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి స్థానిక అధికారులను ఆదేశించారు. 2003లో అప్పటి ఆర్థిక శాఖ మంత్రి, చీరాల శాసనసభ్యులు కొణిజేటి రోశయ్య ఎస్‌సి లకు, బిసిలకు నివేశ స్థలాలు పంపిణీ చేసేందుకు ప్రతిపాదన లు తయారు చేశారు. అప్పుడే లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలు సైతం పంపిణీ చేశారు. స్థానిక రాజకీయాల మూలంగా కొంతమంది హైకోర్టును ఆశ్రయించి స్టే తీసుకురావడంతో పట్టాలు పొందిన లబ్ధిదారులకు స్థలాలు చూపలేకపోయారు. సుదీర్ఘంగా ఎదురు చూసిన లబ్ధిదారులు నీరసించిపోయారు. ఈ విషయాన్ని దేశాయిపేట మాజీ సర్పంచ్ లేళ్ల శ్రీధర్ ఎమ్మెల్యే బలరాం దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే స్పందించి కోర్టు నుంచి క్లియరెన్స్ తీసుకొని





కొత్తగా వేస్తున్న లేఅవుట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

నిరుపేదలకు పంపిణీ చేయాలని సంకల్పించారు. స్థానిక అధికారులతో మాట్లాడి పూర్తి సమాచారం తీసుకొని రెవెన్యూ రికార్డుల్లో ఆర్ఎస్ఆర్‌ను పరిశీలించి అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నారు. ఈ లేఅవుట్‌కు ఆనుకొని వెయ్యి ఇళ్ల నిర్మాణం పేరుతో వెలసిన వివేకానంద కాలనీ సైతం ఉంది. భవిష్యత్‌లో ఈ ప్రదేశం 216 జాతీయ రహదారికి దగ్గరగా ఉండడంతో లబ్ధిదారులకు అన్ని మౌలిక సదుపాయాలకు ఎలాంటి లోటు ఉండదు. స్థానికంగా ఉన్న కొంతమంది ప్రజలు మాత్రం సొనకాలువను ఎలా పంపిణీ చేస్తారని అంటుండడం గమనార్హం. ఏది ఏమైనా 107 మంది నిరుపేదలకు సొంతింటి కల నెరవేరనున్న దూరం రోజుల్లోకి రావడం శుభ పరిణామంగా ప్రజలు భావిస్తున్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ

హత్య కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-సంతమాగులూరు

బల్లికురవ మండలం కొమ్మినేనివారిపాలెం గ్రామంలోని యానాది కాలనీలో ఈ నెల 26వ తేదీ బుధవారం సాయంత్రం జరిగిన హత్య కేసులో, ముద్దాయి పొట్లూరి రామలింగంను అరెస్టు చేసి అద్దంకి కోర్టుకు హాజరు పరుస్తున్నామని సంతమాగులూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి ప్రభాకర్ తెలిపారు. శనివారం సంతమాగులూరు సర్కిల్ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం.. కొమ్మినేనివారిపాలెం యానాది కాలనీలో నివసిస్తున్న మృతుడు పొట్లూరి కోటేశ్వర రావుకు, అదే కాలనీలో నివసిస్తున్న పొట్లూరి రామలింగం పనులకు



తీసుకుపోయే ఒప్పం దంలో కోటేశ్వరావుకు వేరే మేస్త్రి వద్ద 2 వేల రూపాయలను అందజే శాడు. ఆ డబ్బులతో ఇరువురూ అదే రోజు మద్యం సేవించారు. అదే రోజు సాయంత్రం నాలుగు గంటల సమయంలో రామలింగం.. కోటేశ్వరరావు ఇంటి వద్దకు వెళ్లి, కోటేశ్వరరావు ఎక్కడ ఉన్నాడని అతడి భార్య ఏసమ్మను అడిగాడు. ఏసమ్మ తనకు తెలియదని చెప్పడంతో రామలింగం దుర్భాషలాడుతూ వెళ్లిపోయాడు. రామలింగం వెళ్లిన కాసేపటికి కోటేశ్వరరావు ఇల్లు చేరుకున్నాడు. జరిగిన విషయాన్ని ఏసమ్మ కోటేశ్వరరావుకు తెలిపింది. దీంతో కోటేశ్వరరావు బజార్లో ఉన్న రామలింగంను నిలదీసి నీతో పని చేసేందుకు రానని, హైదరాబాదులో ఉన్న తన బావమరిది వద్దకు పనికి వెళ్తానని చెప్పాడు. దీంతో రామలింగం 'నా దగ్గర పని చేయడానికి అడ్వాన్స్ డబ్బులు తీసుకుని హైదరాబాద్ ఎలా వెళ్తావు' అంటూ కోటేశ్వరరావుతో తగాదా పెట్టుకున్నాడు. ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో రామలింగం కర్రతో కోటేశ్వరరావు తలపై మోదడంతో కోటేశ్వరరావు అక్కడికక్కడే మతి చెందాడు. బల్లికురవ ఎస్ఐ వి వేమన, సిబ్బంది ఎల్ నాగూర్, డి అశోక్, ఏ సురేష్ పాల్గొన్నారు.



ఇంటికి తాళం వేస్తున్న జనం

వ్యభిచార గృహానికి తాళం

నిందితులను పోలీసులకు అప్పగించిన జనం

ప్రజాశక్తి-సింగరాయకొండ

సింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని బాలాజీ నగర్‌లో వ్యభిచారం జరుగుతున్న ఓ గృహానికి శనివారం జనం తాళం వేశారు. అనంతరం ఆ ఇంటిలోని వ్యక్తులను పోలీసులకు అప్పగించారు. రాత్రుల సమయంలో మద్యం తాగి ఎవరు పడితే వారు వస్తుండడంతో గమనించిన జనం శనివారం ఉదయం ఆ గృహంలో ఇద్దరు యువకులతో పాటు మహిళలు ఉండడంతో ఆ ఇంటికి చుట్టుపక్కల జనాలు మొత్తం తాళాలు వేశారు. గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ గంజి సుబ్బారావు ఆధ్వర్యంలో ఇంటికి తాళం వేసి ఎస్ఐ శ్రీరామ్‌కు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకొని, ఇంటి తాళం తీసి ఇంట్లో ఉన్న ఒక మహిళ, ఇద్దరు యువకులతో పాటు ఇంటి ఓనర్‌ను సైతం పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు. చుట్టుపక్కల జనం విషయాన్ని సీరియస్‌గా తీసుకొని ఇలా వ్యభిచార గృహాలు నిర్వహించకుండా చూడాలని పోలీసులు వేడుకోవడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దరిశి నియోజకవర్గంలో
నేడు, రేపు లోకేష్ పర్యటన

ప్రజాశక్తి-దరిశి

దరిశి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఆదివారం, సోమవారాల్లో జరగనుంది. అద్దంకి నియోజకవర్గం నుండి లోకేష్ ఆదివారం రాత్రి గం. 8.35 ని.లకు ముండ్లమూరు మండలం శంఖరాపురానికి చేరుకుంటారు. 9.20కు స్థానికుల సమస్యలు తెలుసుకుంటారు. 10.20 కు పోలవరం, 11.35 గం.లకు వేంపాడు వద్ద ఏర్పాటు చేసిన విడిదికి వస్తారు. 31న సాయంత్రం 4 గంటలకు వేంపాడు విడిది నుండి బయలు దేరి 4.15 గంటలకు వేంపాడు గ్రామంలోకి వస్తారు. 5.15 గంటలకు ముండ్లమూరులో బహిరంగ సభలో పాల్గొంటారు. 7.45 గంటలకు పసుపుగల్లుకి చేరుకుంటారు. 9.45 గంటలకు ఉల్లగల్లుకు, 11 గంటలకు కెల్లంపల్లి వద్ద విడిదికి చేరుకుంటారని తెలుగుదేశం పార్టీ కార్యాలయం షెడ్యూల్ ప్రకటించింది.



భోజన ప్లేట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

భోజన ప్లేట్స్ పంపిణీ

ప్రజాశక్తి-వేటపాలెం

జివికెసి ఎయిమ్ ఫర్ సేవ వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులకు భోజన ప్లేట్స్ పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చక్కటి క్రమశిక్షణ కలిగి ఉండేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పి హరిబాబు మాట్లాడతూ విద్యార్థులు లక్ష్యం ఏర్పరచుకొని చదువులో ఎదగాలి అని అన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి సుంకర వెంకట లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకోవడం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ప్రత్తి కృష్ణ మూర్తి, మానస, మౌనిక, రావి మస్తాన్‌రెడ్డి, స్వామి రాఘవేంద్ర, పూల శ్రీనివాసరావు, ప్రేరక్ సుబ్రహ్మణ్యం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఐఏఎస్ అధికారి విజయ్‌కుమార్‌కు
తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-మద్దిపాడు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో ప్రణాళికా కార్యదర్శిగా పనిచేస్తూ ఇటీవలే బాధ్యతలకు రాజీనామా చేసిన మాజీ ఐఏఎస్ అధికారి విజయ్‌కుమార్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. నాయుడుపేట వద్ద విజయపథం యాత్ర నుంచి బయలుదేరి విజయవాడ వెళ్తుండగా శుక్రవారం అర్ధరాత్రి మద్దిపాడు వద్ద ఈయన ప్రయాణిస్తున్న ఇన్నోవాను లారీ ఢీకొట్టింది. స్వల్ప గాయాలతో విజయ్ కుమార్, ఆయన సతీమణి విజయ శ్రీ మరియు సిబ్బంది బయటపడ్డారు. కారు నుజ్జునుజ్జయింది. ప్రాథమిక చికిత్స అనంతరం మరో వాహనంలో విజయ్‌కుమార్ దంపతులు విజయవాడ చేరుకున్నారు.

ఘనంగా మొహరం వేడుకలు

ప్రజాశక్తి-చీరాల



ముస్లిములు ఎంతో పవిత్రంగా నిర్వహించుకునే మొహరం పండుగ వేడుకలు శుక్రవారం అర్ధరాత్రి ఘనంగా జరిగాయి. మొహర్రం వేడుకల్లో భాగంగా చీరాల్లో అర్ధరాత్రి నుంచి ఈ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పేరాల పీర్లచావిడి, ఎల్ఎస్ నగర్, చీరాల నవాబుపేట, గంజిపాలెం తదితర ప్రాంతాల్లో ఈ వేడుకలు జరిగాయి. పలుచోట్ల పీర్లను ఊరేగించారు. భక్తులు పీర్లను చేతపట్టుకుని అగ్నిగుండం తొక్కి, తమ మొక్కులను తీర్చుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో ముస్లిం పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

కురుస్తున్న వర్షాలు..
పసుపు, కంద పంటలకు మేలు

ప్రజాశక్తి-కొల్లూరు

గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు పసుపు, కంద పంటలకు చాలా ఉపయోగమని రైతులు చెబుతున్నారు. కొల్లూరు మండల పరిధిలోని లంక గ్రామాల్లో పసుపు కంద ఎక్కువగా సాగు చేస్తారని అన్నారు. గత సంవత్సరం పసుపుకు, కందకు గిట్టుబాటు ధర లేనప్పటికీ రైతుల్లో ఈ రెండు పంటల పట్ల ఆసక్తి తగ్గలేదు అందువలన చాలా మది రైతులు ఈ సంవత్సరం కూడా పసుపు, కంద సాగు చేయడానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని అన్నారు. కంద మే నెలలో పొలాల్లో చేస్తారు. పసుపు జూన్ జూలై నెలల్లో పొలాల్లో వేస్తారు. ఈ రెండు పైర్లు మొలక దశలో ఉన్నప్పుడు ఈ వర్షాలు పడటం వలన చాలా ఉపయోగకరమని రైతులు చెబుతున్నారు. ఒక ఎకరంలో పసుపు వేయాలంటే 20 బస్తాలు కావాలి బస్తా అంటే(66) కేజీలు ఎకరంలో పసుపు పండించాలంటే



కొబ్బరితోటలో వేసిన పసుపు పైరు, పక్కన కంద పంట

కనీసం 40 నుంచి 50 వేలు ఖర్చవుతోందని అన్నారు. పసుపు బాగా ఊరితే ఒక ఎకరానికి ఎండి పసుపు 30 కింటాలు దిగుబడి వస్తుంది. గత ఏడాది ఏప్రిల్, మే నెలలో పసుపు ధర క్వింటా రూ.4000 వేల నుంచి రూ.5000 వేలు పలకగా ఇప్పుడు జులై నెలలో రూ.13,000 పలుకుతోంది. ఇప్పుడు ఉన్న రేట్లు ప్రకారమైతే ఒక ఎకరానికి మూడు లక్షలు ఆదాయం వస్తుంది. కంద ఒక ఎకరంలో వేయాలంటే 20 పుట్లు కావాలి. పుట్టంటే 250 కేజీలు ఒక ఎకరంలో కంద బాగా పండితే 60 నుంచి 70 పుట్లు దిగుబడి వస్తుంది. ఒక ఎకరం కంద పండించాలంటే 70 వేలు ఖర్చు అవుతుంది. గత ఏడాది డిసెంబర్ జనవరి నెలలో కందధార పుట్టు రూ.3000 వేలు రూ.4000 వేలు పలకగా జూన్ నెలలో రేటు రెండు రెట్లు పెరిగి రూ.10,000 పలికింది. ఈ విధంగా రేటు ఉంటే రైతుకు ఒక ఎకరానికి ఐదు నుంచి ఆరు లక్షల ఆదాయం వస్తుంది. ఈ రెండు పైర్లకి రైతుల దగ్గర సరుకు అయిపోయిన తర్వాత రేట్లు పెరగడం వలన రైతులు చాలా నిరుత్సాహపడుతున్నారు.

ఆక్రమణదారులను వదిలి..
పోరాట నాయకులపై కేసులా?

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరిలో ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేవారు లేకపోవటంతో అధికారుల నిర్లక్ష్యం, నాయకుల అండదండలు తోడు కావటంతో ఆక్రమణ దారులు ఆడిందే ఆట పాడిందే పాట అన్నచందంగా తయారైంది. ఆక్రమణదారులపై చర్యలు చేపట్టాల్సిన అధికారులు పట్టించుకోకుండా ఆక్రమణలను అడ్డుకొనేందుకు పోరాడుతున్న పోరాట నాయకులపై కేసులు నమోదుచేయటంలో ఆసక్తి చూపుతున్నారంటే వారి పనితీరు ఏ విధంగా ఉందో ఇట్టే తెలిసిపోతోంది. ఆక్రమణదారులకు వత్తాసు పలికి పోరాట నాయకులపై కేసులు నమోదు చేయటం దుర్మార్గమని ప్రజాసంఘాల ఐక్యవేదిక విమర్శించింది. వాగు పోరంబోకు భూములను వదలని ఆక్రమణదారులు కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఒంగోలు మార్గంలో సర్వే నెం 895,899,900ఏ సర్వే నెంబర్లలో 345 మంది పేదలకు 2012లో అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో ఏళ్లతరబడి చేసిన పోరాటాల ఫలితంగా పేదలకు పట్టాలు పంపిణీ చేయగా సూరా పాపిరెడ్డినగర్‌గా నామకరణం చేశారు. కనిగిరి మార్కెట్ యార్డ్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న బలసాని బెంజిమెన్ లబ్ధిదారుడుగా పట్టాను పొందటం జరిగింది. అసలు కథ అక్కడే మొదలైంది. పేదలకు



ఆక్రమణలపై ఆర్డీవో కార్యాలయం వద్ద ప్రజాసంఘాల ఐక్యవేదిక ధర్నా (ఫైల్)

పంపిణీ చేసిన పట్టాలపై కన్ను వేసిన బెంజిమెన్ అతని సోదరులు రూబెన్, కోటేశ్వరరావులతో కలసి ఆక్రమణలకు తెరతీశాడు. 70మంది పేదల పట్టాలతోపాటు ప్రభుత్వ అవసరాలకు వదిలిన మరో 8పట్టాలను విక్రయించి సొమ్ము చేసుకోవటం జరిగింది. ఆక్రమణలను గుర్తించిన సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు సిపిఎం కార్యాలయానికి పిలిపించి 2014లో మాట్లాడటం జరిగింది. అంతటితో ఆగకుండా సూరా పాపిరెడ్డినగర్ పక్కనే సర్వే నెం.894లోని 8.04 ఎకరాల వాగు పోరంబోకు భూమిపై కన్నుపడింది. ప్లాట్లుపెట్టి విక్రయాలు సాగిస్తూ అక్రమాలను కొనసాగించాడు. దీంతో ప్రజాసంఘాల నాయకులు పలుమార్లు రెవెన్యూ, మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఒకడుగు ముందుకు వేసి నిర్మాణాలను చేపట్టేందుకు ప్రయత్నించటంతో ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు అడ్డుకున్నారు. ఆక్రమణలను అడ్డుకొని అందుకు కారకులైన వారిపై చర్యలు చేపట్టకపోవటంతో ఆర్డీవో కార్యాలయం వద్ద ఈ ఏడాది మే 24న ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు పిసి కేశవరావు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. దీంతో ఆక్రమణదారులు నాయకులపై ఎస్సీ, ఎస్టీ కేసులను అక్రమంగా పెట్టారు. సరైన విచారణ చేయకుండానే పోలీసు అధికారులు ప్రజా సంఘాల నాయకులపై కేసులు నమోదు చేశారు.

పోరాడేవారిపై కేసులు నమోదు సరికాదు: పిసి కేశవరావు, ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్, కనిగిరి

సూరా పాపిరెడ్డినగర్‌లో పేదలకు పంపిణీ చేసిన 70 పట్టాలను, ప్రభుత్వ అవసరాలకు వదిలిన మరో 8పట్టాలను విక్రయించి సొమ్ము చేసుకున్న బలసాని బెంజిమెన్, రూబెన్, కోటేశ్వరరావు అంతటితో ఆగకుండా 894లోని 8.04 ఎకరాల వాగు పోరంబోకును ఆక్రమించి ప్లాట్లు పెట్టి విక్రయించటం, అక్రమ నిర్మాణాలకు పాల్పడటం చేస్తున్నా అధికారులకు కనపడకపోవటం దారుణం. తమపై కేసులను నమోదు చేసి వారికి సహకారం అందించటం దుర్మార్గం. అక్రమకేసులు తొలగించి ఆక్రమణదారులపై చర్యలు చేపట్టాలి.

కళ్ల కలక సోకితే జాగ్రత్తలు తప్పనిసరి

ఆయుర్వేద సీనియర్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసనాయక్

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

కళ్ల కలక సోకినవారు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని ప్రభుత్వ ఆయుర్వేద సీనియర్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస నాయక్ అన్నారు. కళ్ల కలక అంటే ఏమిటి, వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ గురించి ఆయన వివరించారు. కళ్ల కలక అనగా కంటి పొర యొక్క వాపు. కంటిపొర అనేది ఒక సన్నని పొర. ఇది కంటిలో తెల్లభాగం, కనురెప్పల లోపల ఉంటుంది. సాధారణంగా పిల్లలలో సంభవిస్తుంది. అది సంక్రమణ వలన ఇతరులకు వ్యాపిస్తుంది.

ప్రధాన సంకేతాలు.. లక్షణాలు

ప్రభావితమైన కంటిలో తెల్లగుడ్డు ఎర్ర రంగులోకి మారడం, కళ్లలో నుంచి అధికంగా నీరు రావడం, కళ్ల మంట, దురద, కనురెప్పల వాపు కంటిపొర వాపు, కంటిలో నలకలు ఉన్నట్టు భావన, దృష్టిలో అంతరాయాలు, కాంతికి సున్నితత్వం, ఉదయం నిద్ర లేచేటప్పటికి కంటి రెప్పల వెంట్రుకల మీద జిగురు లాంటి పదార్థం అంటుకొని ఉండడం లక్షణాలుగా ఉంటాయి. ఈ ఇన్ఫెక్షన్ సాధారణంగా బ్యాక్టీరియా వలన కలుగుతుంది.



స్టెఫిలోకోకస్ క్లమిడియా గోనోకొకస్ కొన్ని వైరస్‌ల వల్ల వస్తుంది. కీటకాలు, వ్యాధి సోకిన వ్యక్తులను భౌతికంగా తాకడం వల్ల వ్యాపిస్తుంది. నేత్ర వైద్యులు ఈ కండ్లకలకను నిర్ధారణ చేయగలుగుతారు. కండ్లకలక యొక్క ప్రభావం కంటి చూపు మీద, కంటి పొర మీద, బాహ్య కన్ను కణజాలం కంటి యొక్క లోపలి భాగాలను ఎంతవరకు ప్రభావితం చేసిందని నిర్ధారించడం ద్వారా చికిత్స ఆధారపడి ఉంటుంది. సాధారణంగా కంటి సమస్య నాలుగు వారాల లోపు ఉంటుంది. సుదీర్ఘకాల సంక్రమణం లేదా చికిత్సకు లొంగని సందర్భంలో ఒక శ్వాబ్‌ను తీసి



దానిని పరీక్ష కోసం పంపుతారు.

చికిత్సా విధానం

కళ్ల కలక చికిత్స వ్యాధి కారణం మీద ఆధారపడి ఉంటుంది. యాంటీ బయాటిక్ కంటి చుక్కలు బ్యాక్టీరియల్ అంటు వ్యాధులకు సరిపోతాయి, కానీ వైరల్ ఇన్ఫెక్షన్లకు అయితే అవి ఒక్కటే పనిచేయవు. కడుపులోకి మందుల కోర్సును వాడవలసి ఉంటుంది. అలెర్జీ వలన సంభవించిన కండ్లకలక కోసం, యాంటీ హిస్టామైన్లు, కంటి చుక్కలు ఇస్తారు. కళ్ల కలక సమయంలో కాంటాక్ట్ లెన్సును వాడకూడదు. ఇతర సభ్యులకు కళ్ల కలక సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రభావిత కన్ను, కళ్లను తాకరాదు. చేతులను శుభ్రంగా కడుగుకోవాలి. తువ్వాళ్లు, సౌందర్య ఉత్పతులను ఒకరివి వేరేవారు ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించరాదు.

వ్యవసాయ పెట్టుబడులు తగ్గించి

గిట్టుబాటు ధర లభించేలా చర్యలు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్



లోకేష్ వెంట నడుస్తున్న ఉమ్మడి ప్రకాశం జిల్లా టిడిపి నేతలు

ప్రజాశక్తి-అద్దంకి

'సిఎం జగన్మోహన్‌రెడ్డి అనాలోచిత విధానాలు, అవగాహనరాహిత్యం కారణంగా గత నాలుగేళ్లుగా రాష్ట్ర రైతాంగం అప్పుల ఊబిలో చిక్కుకుంది. దేశం మొత్తమ్మీద అప్పుల్లో ఎపి రైతాంగాన్ని నెం.1 స్థానంలో నిలిపిన ఘనత జగన్ ప్రభుత్వానిదే.. రైతు ఆత్మహత్యల్లో మూడో స్థానం, కౌలురైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానానికి చేర్చారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవసాయ పెట్టుబడులు తగ్గించి.. పంటలకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటాం..' అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు.

అద్దంకి అండర్‌పాస్ వద్ద పిచికలగుడిపాడు, కుర్రవానిపాలెం గ్రామాల ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. లోకేష్ మాట్లాడుతూ ఉద్యానవన రైతులు పంటలను నిల్వ చేసుకునేందుకు కోల్డ్‌స్టోరేజిల నిర్మాణానికి సబ్సిడీలను అందజేస్తామన్నారు.

కొరిశపాడు మండల రైతుల వినతి

కొరిశపాడు మండల రైతులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గుండ్లకమ్మ నదిపై ఎత్తిపోతల పథకం కరెంటు బిల్లులు చెల్లించకపోవడంతో లిఫ్ట్ ఇరిగేషన్ శిథిలావస్థకు చేరిందన్నారు. నారా లోకేష్ స్పందిస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చాక గుండ్లకమ్మ ప్రాజెక్టుపై లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పునరుద్ధరిస్తామన్నారు. కరెంటు బిల్లును గతంలో ప్రభుత్వమే భరించిన విధంగా భరించేలా చర్యలు చేపడతామన్నారు.

ఎత్తిపోతల పథకం బాధితుల వినతి

మేదరమెట్లలో కొరిశపాడు ఎత్తిపోతల పథకం బాధితులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రాజెక్టు పనులు అర్థాంతరంగా ఆగిపోవడంతో రిజర్వాయర్ శిథిలావస్థకు చేరిందన్నారు. నారా లోకేష్ స్పందిస్తూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ముంపు బాధితుల సమస్య పరిష్కరించి, కొరిశపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని పూర్తిచేస్తామన్నారు.

యువగళం పాదయాత్రలో నరేంద్రవర్మ

బాపట్ల: సంతనూతలపాడు నియోజకవర్గంలో గుండ్లాపల్లి గ్రామంలో జరుగుతున్న పాదయాత్రకు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు వేగేసిన నరేంద్రవర్మ సంఘీభావం తెలిపారు.

పర్చూరులో మళ్లీ జెండా ఎగరవేయాలి

మద్దిపాడు: పర్చూరులో మళ్లీ పసుపు జెండా ఎగురవేయాలని, గెలుపుపై కాదు.. మెజారిటీపై దష్టి సారించాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. శనివారం గుండ్లాపల్లి క్యాంప్ సైట్‌లో పర్చూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలకు ఇబ్బంది వస్తే నేరుగా పార్టీనే స్పందిస్తోందని, ఏ పార్టీ చేయని విధంగా కార్యకర్తలకు సంక్షేమ నిధితో పాటు బీమా కల్పించామని తెలిపారు. జిల్లాలో పెద్దాయన అని చెప్పుకుని తిరిగిన వ్యక్తి పార్టీ మారారని కానీ కార్యకర్తలు మారలేదని అన్నారు. నాయకులు వస్తూ పోతుంటారు, కార్యకర్తలే శాశ్వతమని తెలిపారు. మిమ్మల్ని అక్రమంగా ఇబ్బంది పెట్టిన వారిని తాను వదిలిపెట్టనని,. మీకు ఏలూరి సాంబశివరావు అండగా ఉంటాడని వారిలో ధైర్యాన్ని నింపారు. జగన్ పనైపోయిందన్న భావనలో వైసీపీ కార్యకర్తలున్నారని రాబోయే 9 నెలలే కీలకమన్నారు.



లోకేష్‌తో కరచాలనం చేసేందుకు ఆసక్తి చూపుతున్న అభిమానులు





పర్చూరు నియోజకవర్గ సమావేశంలో మాట్లాడుతున్న ఏలూరి సాంబశివరావు, హాజరైన మహిళలు



గ్రానైట్ రాయిపై లోకేష్ ప్రతిమను ఆయనకు బహుకరిస్తున్న పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, టిడిపి నేత దామచర్ల సత్య

- ప్రజాశక్తి, మద్దిపాడు

ఏకరూప పౌరస్మృతిపై సెమినార్ జయప్రదం చేయండి

లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఏవి.పుల్లారావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఏక రూప పౌర స్మృతి(యుసిసి)పై ఒంగోలులో ఈనెల 31న జరగనున్న సెమినార్‌ను జయప్రదం చేయాలని లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఏవి పుల్లారావు పిలుపునిచ్చారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో శనివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ప్రకాశం కన్వీనర్ ఎ.వి పుల్లారావు మాట్లాడుతూ ఎలాంటి ముసాయిదా లేని యూనిఫారం సివిల్ కోడ్ పై అభిప్రాయాలు తెల్పాలన్న వాదనకు ప్రధాని మోడీ తెరలేపారన్నారు. ప్రజలే ముందుగా తమ అభిప్రాయాలు చెప్పాలని, యుసిసి ప్రతిపాదనను కాదన్న వారందరూ దేశ సమైక్యతకు, అభివద్ధికి ఆటంకులుగా చిత్రించాలని పథకం పన్నారన్నారు. అందుకోసం 22వ లా కమిషన్ ను నియమించారని, ఇదే అంశంపై 2018లో 21వ లా కమిషన్ ను నియమించారన్నారు."ప్రస్తుత పరిస్థితుల్లో యుసిసి అనవసరం, అవాంఛనీయం ముందుగా ఏ మతానికి ఆ మతం, తమలో నెలకొన్న వివక్షలు, తేడాలను గుర్తించాలి. వాటిని సరిచేసుకోవాలి. అన్ని మతాల మహిళల వివక్షతలపై, దృష్టి పెట్టాలి. సంస్కరించుకోవాలి." అన్నది కమిషన్ రిపోర్ట్ సారాంశమన్నారు. ఆ రిపోర్టు ప్రస్తుత పరిస్థితులకు, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఉందని, అది మోడీ పరివారపు వ్యూహాలకు అనుగుణంగా లేదన్నారు. దీనిని చెత్తబుట్టలో వేశారని, మోడీకి యుసిసి ప్రధానం కాదన్నారు. 2024లో ఎన్నికలు పూర్తయ్యే వరకూ యుసిసిపై ఎడతెగని చర్చలు నడవాలని, సమస్యల నుండి ప్రజల దష్టిని మళ్లించాలన్నది వారి వ్యూహమన్నారు. మోడీ ప్రభుత్వ అనుచిత నిర్ణయంపట్ల దేశవ్యాపితంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయని, ఈ సమస్యపై రాష్ట్రంలోని అధికార పార్టీ, ప్రధాన ప్రతిపక్షం నోరు మెదపకపోవటం దురదష్టకరమని తెలిపారు. ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి.శేషయ్య మాట్లాడుతూ ఏకరూప పౌరస్మృతి యుసిసి ఈ అంశంపై హేతుబద్ధమైన సమాచారాలను ప్రజల ముందుంచేందుకే ఈనెల 31 తేదీన ఒంగోలు యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో సాయంత్రం ఐదు గంటలకు ఏకరూప పౌరస్మృతి పై సెమినార్ జరుగుతుందన్నారు. ముఖ్య వక్తగా ఎమ్మెల్సీ ఎస్ లక్ష్మణరావు గారు ఎమ్మెల్సీ పాల్గొని ప్రసంగిస్తారని తెలియజేశారు. అభ్యుదయవాదులు ప్రజాతంత్ర వాదులు లౌకిక రాజ్యాంగ పరిరక్షణ కోరుకునే ప్రతి ఒక్కరుఈ సెమినార్ కు హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ జయప్రకాష్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్, ఇతర సంఘాల నాయకులు సుబ్రహ్మణ్య చారి, భాస్కర్ ,తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఏవి.పుల్లారావు

విజయసాయిరెడ్డిని కలిసిన బూచేపల్లి



జిల్లా కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.



ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు

మణిపూర్ ఘటనను నిరసిస్తూ విద్యార్థులు ధర్నా

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న ఘోరాలను నిరసిస్తూ యర్రగొండపాలెం ప్రభుత్వ కళాశాల విద్యార్థులు శనివారం అంబేద్కర్ కూడలిలో నిరసన, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మణిపూర్‌లో అంత ఘోరంగా మహిళలపై, పోలీసులపై, ప్రజలపై దాడులు చేస్తున్న ప్రధానమంత్రి మోడీ స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. మానవహారం చేసి నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.


కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోర్నాల పంచాయితీ కార్యదర్శి మోహన్‌రావు తెలిపారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రతపై ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పించారు. చెత్తా చెదారం రోడ్ల మీద పడేయకూడదన్నారు. మరుగుదొడ్లనే వాడుకోవాలన్నారు. మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు రావన్నారు. అపరిశుభ్రంగా ఉంటే వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, సచివాలయ కార్యదర్శి వసుందర, వాలంటీర్లు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

మున్సిపల్ ఛైర్మన్ చల్లాకు సతీ వియోగం

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి మున్సిపల్ ఛైర్మన్ చల్లా అంకులు సతీమణి చల్లావెంకాయమ్మ(65) మృతి చెందారు. శనివారం ఉదయం 6.30 నిమిషాల సమయంలో చల్లా అంకులుతో ఆయన సతీమణి మాట్లాడుతూ కుప్పకూలిపోయారు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించే లోపే ఆమె మృతి చెందారని వైద్యులు తెలిపారు. చల్లా వెంకాయమ్మ మృతి చెందిన తెలిసి పలువరు ఆమెకు నివాళులర్పించి, అంకులును, కుటుంబ సభ్యులును పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్‌పిటిసి వేమాశ్రీనివాసరావు, మండల వైసిపి కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకట్రావు, మండల నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు, టి.రామారావు, మున్సిపల్ కౌన్సిలర్లు సోమాశేషాద్రి, పొదిలి వెంకాయమ్మ, ఎస్‌కె ఖాజా, ఎం.యల్లయ్య, ఎ. రామబ్రహ్మం, మున్సిపల్ కమీషనర్ ఎస్‌కె ఫజులుల్లా, మున్సిపల్ సిబ్బంది కరుణ, మేనేజర్ నివాళులు అర్పించారు.

కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి : ఎపి రైతుసంఘం

ప్రజాశక్తి-చీమకుర్తి

కారుమంచి కాలువ పునరుద్ధరణ చేయాలని కోరుతూ ఈనెల 31న ఒంగోలు కలెక్టరేట్ ఎదుట ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతుసంఘం నాయకులు కోరారు. గత రెండు రోజులుగా మండలంలోని సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బెజవాడ శ్రీనివాసరావు, క్రిష్టిపాటి చిన్నపురెడిడ్డి, జిల్లా నాయకులు కొల్లూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నాయకులు మండలంలోని ఏలూరివారిపాలెం, గోనుగుంట, రామచంద్రాపురం, జియల్‌పురం, పిడతలపూడి, బూసరపల్లి, పులికొండ, చిన్నరావిపాడు, ముువ్వావారిపాలెం, మర్రిపాలెం, ఎనికపాడు, మద్దులూరు గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ధర్నా కరపత్రాలను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ఈనెల 31న జరిగే ధర్నా కార్యక్రమంలో ఎక్కువ సంఖ్యలో రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నల్లూరికృష్ణయ్య, మాదాల నరసింహారావు, కొల్లూరి అక్కయ్య, సిఐటియు జిల్లా నాయకులు పూసపాటి వెంకటరావు, మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న రైతుసంఘం నాయకులు

25 వేల గడపల ప్రజల్లో ఆనందం చూశా : టిజెఆర్


ముగింపు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందండంతో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా మండలంలో తిరిగిన 25వేలగడపల ప్రజల కళ్ళల్లో ఆనందం చూసానని శాసనసభ్యులు టిజెఆర్ సుదాకర్‌బాబు తెలిపారు. మండలంలోని ఉప్పుగుండూరులో నాలుగు రోజులపాటు గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. శనివారంతో మండలంలోని అన్ని గ్రామాలు పూర్తి చేసుకొని ముగింపు సభ నిర్వహించారు ఈ సభకు సొసైటి ఛైర్మన్ యు.శ్రీనివాసప్రసాదు అద్యక్ష్యత వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపకు మనప్రభుత్వం సందర్భంగా రోడ్లు, సైడు కాలువలు సమస్యలు అడిగారు ఆసమస్యలు తక్షణమే పూర్తి చేస్తానన్నారు అదేవిదంగా ఉప్పుగుండూరుకు కనీసం 50పడకలు ఆస్పత్రి అయిన తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు ఎన్ని ఆటంకాలు వచ్చిన మండలంలో అన్ని కుటుంబాలను కలిసి వారి సమస్యలు బాగోగులు తెలుసుకున్నానన్నారు మన నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి కొడుకు లోకేష్ పాదయాత్రపేరుతో నియోజకవర్గంలో అబివద్ధిగురించి మాట్లాడకుండా కేవలం నన్నుతిట్టడమే పనిగా పెట్టుకున్నారనియ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవరకొండ జయమ్మ, ఎఎం ఛైర్మన్ మారెళ్ళ బంగారుబాబు, మాజీ ఛైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి, రాష్ట్ర డైరెక్టర్లు చెన్నకేశవులు, విజయకుమార్, వైసిపి గ్రామ అద్యక్షులు మాదాసు రాంబాబు, కొంజేటి సురేష్‌బాబు, డానియల్, కోయి హనుమయ్య, ఎంపిటిసి మున్నంగి వెంకట్రావు, మారెడ్డి సుబ్బారెడ్డి, వీరారెడ్డి, సచివాలయ కన్వీనర్లు, వివిద గ్రామాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : నాగార్జున రెడ్డి

ప్రజాశక్తి-పొదిలి

రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం పొదిలి నగర పంచాయతీ పరిధిలోని నందిపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయప పాల్గొన్నారు. ప్రతి గడపకు వెళ్లి వృద్దులకు పలకరిస్తూ సంక్షేమ పథకాలన్నీ వస్తున్నాయా అంటూ ఆప్యాయంగా పలకరించారు. ప్రభుత్వ పథకాలపై లబ్ధిదారులకు వివరిస్తూ ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆ సమస్యలపై అక్కడికక్కడే అధికారులను పిలిచి సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జున రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ప్రతి గడప గడపన మహిళలు ఎమ్మెల్యే గారికి బొట్టు పెట్టి హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, నగర పంచాయతీ అధ్యక్షురాలు ఎస్‌కె.నూర్జహాన్ బేగం, నగర పంచాయతీ బిసి సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాసులు, మండల అభివృద్ధి అధికారి పి.శ్రీకృష్ణ, ఇఓఆర్‌డి రాజశేఖర్ మండల నాయకులు బజాజ్ రమణారెడ్డి, దోర్నాల చిన్న నారాయణరెడ్డి, తల్లపురెడ్డి వెంకట నారాయణరెడ్డి, కార్యకర్తలు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

మణిపూర్ సిఎంను బర్తరఫ్ చేయాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మణిపూర్ సిఎంను బర్తరఫ్ చేయాలని బిసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి యాపర్తి వీరయ్య, డాక్టర్ బట్టపోతుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం వారు మాట్లాడుతూ బిజెపి అధికారంలో ఉంటే మున్ముందు మణిపూర్ లాంటి ఘటనలు ఇంకా ఎన్నో చూడాల్సి వస్తుందని తెలిపారు. అత్యంత క్రూరమైన ఘటనలు మణిపూర్‌లో జరిగాయని, బిజెపి ప్రభుత్వం వాటిని నివారించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. మణిపూర్ ఘటనలో దీర్ఘకాలిక కుట్రకోణం దాగుందని పేర్కొన్నారు. మెజారిటీ వర్గమైన మెయితీలను ఎస్సి, ఎస్టిల్లో చేర్చడానికి బిజెపి మేనిఫెస్టోలో పెట్టిందా అని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వమే మైనార్టీ తెగమీద ఉద్దేశపూర్వక లక్ష్యంతో పనిచేసినట్లు కనిపిస్తోందని పేర్కొన్నారు. ఓట్లకోసం మైనార్టీలను లక్ష్యంగా వాడుకుంటున్నారని తెలిపారు. మానవ సమాజం సిగ్గు పడేలా మణిపూర్‌లో దారుణాలు చోటు చేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు, హత్యలు, హింస పెరిగిపోతోందని, దీనిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని కోరారు. మణిపూర్‌లో గత మూడు నెలలుగా మారణకాండ జరుగుతున్నా శాంతి భద్రతలను కాపాడాల్సిన ప్రధాని మోడీ మౌనం వహించడం దుర్మార్గమన్నారు. వెంటనే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు యాపర్తి వీరయ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బట్టపోతుల వెంకటేశ్వర్లు, బంగ్లా సుబ్బయ్య, కోశాధికారి ఎడవల్లి రామయ్య, మండల యువజన సంఘం అధ్యక్షులు మోటుకూరి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు బత్తుల కాటమరాజు తదితరులు పాల్గొన్నారు.

టిపి.నగర్ పూజల్లో వైసీపీ నాయకులు

ప్రజాశక్తి-సింగరాయకొండ

మండలంలోని సోమరాజుపల్లె గ్రామ పంచాయతీలోని తిరుమల పట్టాభి నగర్‌లోని శ్రీకోదండరామస్వామి వారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గ వైసీపీ మాజీ ఇంచార్జి, మాజీ పిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, రాష్ట్ర వైసీపీ వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్‌రెడ్డి, సింగరాయకొండ మండల యువజన అధ్యక్షులు శీలం రాము, కొండపి మాజీ ఏఎంసీ ఛైర్మన్ రాపూరి ప్రభావతి మాజీ జడ్పీటీసీ చల్లంచర్ల కోటేశ్వరరావు, ఎంపీటీసీ బాపట్ల రమణమ్మ, చొప్పర వెంకన్న నాయకులు కొక్కిలిగడ్డ హనుమంతరావు, కుంచాల రవి, సుల్తాన్, శీలం ప్రవీణ్, మద్దెల మధు, దేవళ్ళ రమణమ్మ, తన్నీరు శ్రీను, చెప్పర శివ, శీలం గోపి, కత్తి రాఘవులు, కత్తి రమణయ్య, కత్తి ప్రసాదు, కార్యక్రమ నిర్వాహకులు స్వర్ణ సింగయ్య, వెంకయ్య, శివ, గ్రామ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్సై అంకమరావు

ఘనంగా టైగర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని మణికంఠ పంక్షన్ హాల్‌లో శనివారం ఆర్డీటీ ఆధ్వర్యంలో టైగర్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎస్సై అంకమరావు మాట్లాడుతూ చెంచులు అభివృద్ధి చెందాలంటే వారి పిల్లలను చక్కగా చదివించుకోవాలన్నారు. ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలను కూడా అభివృద్ధి పరచుకోవాలని తెలిపారు. ఫారెస్టు సెక్షన్ అధికారి సక్రు నాయక్ మాట్లాడుతూ 40వేలు సంఖ్య ఉండే పులులు ఇప్పుడు 1400కు చేరాయని, అడవిని కాపాడుకోవాలంటే పులులను కాపాడుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణ బాగుంటే సకాలంలో వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఆర్డీటీ వారు గుడ్లు ఇస్తున్నారని, పక్కా గృహాలు నిర్మిస్తున్నారని,. పౌష్టికాహారం అందజేస్తున్నారని అందుచేత జంతువులను చంపకూడదు అని చెప్పారు. అడవిలో దొరికే ఫలసాయం గిరిజన స్టోర్‌లలో అమ్ముకునే విధంగా ఆర్డీటీ సహకరిస్తుందన్నారు. అనంతరం పిల్లలకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద మంతనాల ఉపాధ్యాయుడు మంతయ్య, దోర్నాల ఏరియా టీం లీడర్ వేమయ్య, యర్రగొండపాలెం ఏరియా టీం లీడర్ గిరిజ, రీజనల్ డైరెక్టర్ పుష్పలత, ఫారెస్టు అధికారులు, ఆర్డీటీ సిబ్బంది పాల్గొన్నారు.


బ్యాంకుకు సెలవు వస్తే., ఏటిఎంకు కూడా సెలవే



మూతపడిన ఎస్‌బిఐ ఏటిఎం

ప్రజాశక్తి - పంగులూరు

ఏటీఎం అంటే ఎనీ టైం మనీ అని అంటారు. రాత్రి అయినా, పగలైనా, ఏటీఎం దగ్గరికి వెళ్లి వినియోగదారులు తమ కార్డును ఉపయోగించుకొని డబ్బు పొందవచ్చు అని చెబుతుంటారు. అయితే ఇక్కడ ఏటీఎం మాత్రం రాత్రి 8 గంటల వరకే పని చేస్తుంది. బ్యాంకుకు సెలవు వస్తే, ఏటీఎంకు కూడా సెలవు వచ్చినట్టే. ఆ రోజు ఏటీఎం మూతపడ్డట్టే. ఇది పంగులూరులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఏటీఎం పరిస్థితి. ఇక్కడ ఏటీఎంను సుమారు 8 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు. అప్పటి నుండి ఏటీఎం ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకే పని చేసేది. మిగతా సమయాల్లో మూతబడి ఉంటుంది. అత్యవసరంగా డబ్బు అవసరమైన వారు నిరాశగా వెనుతిరిగి వెళ్లాల్సిందే. బ్యాంకు సెలవు దినాల్లో కూడా ఏటీఎం మూతబడి ఉండటంతో వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. బయట వెయ్యి రూపాయలు కావాలంటే పది రూపాయలు కమిషన్ ఇవ్వాల్సి వస్తుందని వినియోగదారులు ప్రజాశక్తికి తెలిపారు. సెలవు దినాల్లో ఏటీఎం కూడా మూసివేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ఇండియా చెప్పిందేమో కానీ, ఇక్కడ అధికారులు మాత్రం ఖచ్చితంగా సెలవుల్లో ఏటీఎంను మూత వేస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా వినియోగదారులు ఇబ్బందులను గమనించి ఏటీఎంను మూత వేయకుండా అందుబాటులో ఉంచాలని పలువురు కోరుతున్నారు.



పీడీసీసీ బ్యాంకు చైర్మన్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కారంచేడు

ఉమ్మడి ప్రకాశం జిల్లా నూతన పిడిసిసి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వైఎం ప్రసాద్‌రెడ్డికి కారంచేడు మండలం దగ్గుబాడు సర్పంచ్ పర్చూరు నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షులు గేరా రవీంద్రనాథ్ ఠాగూర్, పర్చూరు మాజీ ఎంపీపీ కొల్లా వెంకటరావు శనివారం పిడిసిసి కార్యాలయంలో చైర్మన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పద్యాలు, ప్రతిపదార్థాలు తొలగించడం బాధాకరం

పలువురు తెలుగు ఉపాధ్యాయుల ఆవేదన

ప్రజాశక్తి - పంగులూరు

రాష్ట్ర విద్యాశాఖ పరీక్షల విభాగం పదో తరగతి తెలుగులో పరీక్ష విధానం ప్రశ్నాపత్రంలో మార్పులు చేశారని, ఈ మార్పులు సమంజసం కాదని పంగులూరు మండలంలోని జిల్లా పరిషత్, ఉన్నత పాఠశాలల తెలుగు ఉపాధ్యాయులు పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విద్యాశాఖ పరీక్షల విభాగంలో 10వ తరగతి ప్రశ్నాపత్రంలో మార్పులు చేసిన విషయం పాఠకులకు ఈ విషయమై తెలుగు ఉపాధ్యాయులు, శనివారం ప్రజాశక్తితో మాట్లాడుతూ, విషయ నిపుణులు10వ తరగతి ప్రశ్నాపత్రంలో ఏ ప్రమాణాల ఆధారంగా మార్పులు తీసుకొచ్చారో అర్థం కావడం లేదన్నారు. పద్యం, ప్రతిపదార్థం తీసివేసి వాళ్ల సాధించిన ఘనత ఏమిటో అర్థం కావడంలేదని తెలిపారు. తెలుగు వైభవాన్ని చాటి చెప్పే పద్యాలు, ప్రతిపదార్థాలను తొలగించడం బాధాకరమని అన్నారు. పద్యానికి ప్రతిపదార్థం, తాత్పర్యం తొలగింపు సరైన విధానం కాదని, ఇలాగైతే విద్యార్థులు పద్యాలను కంఠస్థం చేయటం మానివేస్తారని అన్నారు. పద్యాలను కంఠస్థం చేయకపోతే సాహిత్య విలువలు, మాతృభాష మాధుర్యాన్ని ఎలా పొందగలుగుతామని వారు ప్రశ్నించారు. తెలుగు పద్యం తెలుగు భాష సొత్తు అని, ప్రశ్నాపత్రంలో మార్పులు చేయటం తప్పులేదు గాని, కనీస విలువలు, భాషా సాంప్రదాయాలు పాటించాల్సిన అవసరం ఉందని తెలుగు ఉపాధ్యాయులు తెలిపారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా పున్ణపరిశీలించి, పద్యానికి ప్రతిపదార్థం, భావాలను రాసే ప్రశ్నలను కొనసాగించాలని, పద్యం యొక్క ఔన్నత్యాన్ని, తెలుగు భాష సౌరభాలను, సాహిత్య విలువలను కాపాడాలని కోరారు.

తెలుగు సాహిత్యానికి సొగసులద్దిన సినారె..



సినారె చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సాహితీ భారతి నిర్వాహకులు

ప్రజాశక్తి-బాపట్ల

తెలుగు సాహిత్యానికి సొగసులద్ది, సాహితీ ప్రస్థానంలో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకున్న జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సి.నారాయణరెడ్డి చిరస్మరణీయులని ప్రముఖ వైద్యులు ప్రజాకవి ఎస్.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం నారాయణరెడ్డి 92వ జయంతి సందర్భంగా సాహితీ భారతి ఆధ్వర్యంలో జమేదార్‌పేటలో నిర్వహించిన కార్యక్రమంలో సినారె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దాదాపు 300 సినిమాలకు 3500 పైచిలుకు పాటలు రచించారన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదంషఫీ మాట్లాడుతూ సినారె ఆంధ్ర రాష్ట్ర సాహిత్య అకాడమీ అవార్డు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుతో పాటు 1988లో జ్ఞానపీఠ అవార్డు గ్రహీతగా తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సాహితి భారతీయ అధ్యక్షులు రావూరి నరసింహవర్మ, ఎం.జాకబ్, పువ్వాడ వెంకటేశ్వర్లు, ఎన్.కష్ణ, మర్రి మాల్యాద్రిరావు, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి అవ్వారి వెంకటేశ్వర్లు, రెంటాల మురళీ, రాధాకష్ణమూర్తి పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత వందనం మాస్టారు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

స్ఫూర్తి ప్రదాత వందనం మాస్టారు అని మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు అన్నారు. ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు గంగవరపు వందనం మాస్టారు వర్థంతి సందర్భంగా కరెంట్ ఆఫీసు వద్ద ఏర్పాటు చేసిన కాంస్య విగ్రహాన్ని శనివారం మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, వైసీపీ రాష్ట్ర నాయకులు నలమలపు కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ ఉప్పుగుండూరు దళిత కాలనీలో జన్మించిన గంగవరపు వందనం మాస్టారు కష్టపడి చదివి ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించడం గొప్పపరిణామమన్నారు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడన్నారు. ఆనాడు దళితులు పట్ల వ్యవహరిస్తున్న అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి వందనం మాస్టారు అన్నారు. అదే స్ఫూర్తితో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు. దేవరంపాడు వద్ద జరిగిన ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో గాంధీజీతో స్వాతంత్ర్యోద్యమంలో వందనం మాస్టారు పాల్గొన్నారని గుర్తు చేశారు. గాంధీజీ అడుగుజాడల్లో నడిచిన వ్యక్తి అన్నారు. దళిత బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. స్ఫూర్తి ప్రదాత వందనం మాస్టారు అని కొనియాడారు. వందనం మాస్టారు జీవితంలో జరిగిన ముఖ్యమైన ఘట్టాలతో ముద్రించిన పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తాటి అనురాధ, లిడ్ క్యాప్ డైరెక్టర్ కంచర్ల సుధాకర్, ప్రముఖ కవి, రచయిత పాటిబండ్ల ఆనందరావు, వైసిపి నాయకులు మద్దిసాని నాగేశ్వరరావు, ఇమ్మిశెట్టి బాలకృష్ణ, సందిపోగు అనురాధయ్య, వందనం మాస్టారు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వందనం మాస్టారుకు కనకారావు మాదిగ నివాళి



పైప్ లైన్ల నిర్మాణ పనులు

రూ.6.38 కోట్లతో జగనన్న కాలనీలకు జలధార

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల జగనన్న కాలనీలకు జలధార (తాగునీటి) కోసం ప్రత్యేక పైప్ లైన్ల నిర్మాణ పనులు శరవేగంతో జరుగుతున్నాయి. మూలపాలెం జగనన్న కాలనీలో 1050 గృహాలకు పట్టణంలో ఉప్పరపాలెంలో నూతనంగా నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకు నుంచి తాగునీటి సరఫరాకు అనుసంధానం చేస్తూ పైపులైన్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్ తెలిపారు. జలజీవన్ మిషన్ ద్వారా రూ.1.14 కోటితో గ్రామీణ నీటి సరఫరా(ఆర్‌డబ్ల్యూఎస్) విభాగం ఈ పనులు చేపట్టిందన్నారు. అదేవిధంగా అమత్ 2.0 కింద రూ.5 కోట్ల 24 లక్షలతో పాడిసన్ పేట జగనన్న కాలనీలో, 3665 గృహాలకు, బేతనీ కాలనీ జగనన్న లేఔట్లో 656 గృహాలకు, డ్రైవర్స్ కాలనీ వాసులకు తాగునీటిని సరఫరా చేసేందుకు మూడు ప్రాంతాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి పైప్‌లైన్‌ల నిర్మాణాలకు ఆర్థిక అనుమతుల కోసం ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని రైలుపేట ప్రాంతంలో కొత్త పైప్‌లైన్, పట్టణంలో ఇతర ప్రాంతాల్లో దెబ్బతిన్న పైప్‌లైన్ స్థానే అవసరమైన చోట్ల కొత్త పైప్‌లైన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మొత్తంగా రూ.6.38 కోట్లతో చేపట్టిన పనుల్లో ఇప్పటికే మూలపాలెం జగనన్న లేఅవుట్‌కు తాగునీటి సరఫరా పనులు ప్రారంభించామని తెలిపారు. రానున్న రెండు మూడు నెలల్లో ఆ కాలనీకి తాగునీటి సరఫరా చేస్తామన్నారు. ప్యాడిసన్‌పేట జగనన్న కాలనీ, బెతనీ కాలనీ లేఔట్లలో రహదారుల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.



ప్రజలతో కృష్ణ చైతన్య

'గడప గడపకూ'లో కృష్ణ చైతన్య

ప్రజాశక్తి - సంతమాగులూరు

అర్హులైన ప్రతి పేదవానికి, జగనన్న నవరత్నాలలోని సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతుందని రాష్ట్ర శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్, వైసీపీ అద్దంకి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య తెలిపారు. శనివారం మండలంలోని వెల్లలచెరువు గ్రామంలో 5వ రోజు కొనసాగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్యను గడప గడపనా ఆప్యాయతతో ప్రజలు స్వాగతించారు. ఈ సందర్భంగా గ్రామంలో లబ్ధిదారులకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ, దేశంలో ముందెన్నడూ లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలుపరుస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనను ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, వైసీపీ మండల కన్వీనర్ చింతా రామారావు, చింతా గోవిందరావు, ఇప్పల ముసలారెడ్డి, చింతా శ్రీధర్, గుండపునేని సుబ్బారావు, బండి కోటిరెడ్డి, ఆలూరి శ్రీనివాసరావు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



బాలినేనిని కలిసిన స్టాండింగ్ కమిటీ సభ్యులు

జగనన్న సురక్షతో ప్రజలకు మేలు
ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం 47, 48, 49, 50 డివిజన్‌ల సచివాలయల పరిధిలో సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బాలినేని శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ప్రజలకు మంజూరైన వివిధ రకాల ధృవీకరణ పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలు వారికి కావాల్సిన వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం ఆఫీసుల చుట్టూ తిరగకుండా నేరుగా వాలంటీర్లే వారి వద్దకు వచ్చి వారికి కావాల్సిన సర్టిఫికేట్ల సమాచారం తీసుకొని అధికారుల ద్వారా వాటిని అందించడం జరుగుతోందన్నారు. కార్యక్రమాల్లో నగర మేయర్ గంగాడ సుజాత, ఒడా చైర్మన్ శింగరాజు మీనా కుమారి, కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు, ఇంజినీర్ కె మాల్యాద్రి, డిఈఈ గణపతి, పద్మజా, 48వ డివిజన్ కార్పొరేటర్ వేమూరి భవాని, వేమూరి మాల్యాద్రి, 49వ డివిజన్ కార్పొరేటర్ అంగిరేకుల గురవయ్య, 50వ డివిజన్ కార్పొరేటర్ అంబటి ప్రసాదరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

బాలినేనిని కలిసిన స్టాండింగ్ కమిటీ సభ్యులు

ఒంగోలు నగపాలక సంస్థ స్టాండింగ్ కమిటి సభ్యులుగా ఇటీవల ఎన్నికైన కార్పొరేటర్లు శనివారం ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఆయనను పూలమాలలతో సత్కరించారు. బాలినేనిని కలిసిన వారిలో నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటి మేయర్ వేమూరి బుజ్జి, స్టాండింగ్ కమిటి సభ్యులు షేక్ పాతిమాభి, ఆదిపూడి గిరిజా శంకర్ శాండిల్య, నూకతోటి మస్తానమ్మ, కండె స్వాతి, వెన్నపూస కుమారి, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ అశాస్త్రీయ విధానాలను ఖండించండి: జెవివి

- డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యపుస్తకాల్లో కొనసాగించాలి!
- జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు ఏవి పుల్లారావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్



సమావేశంలో మాట్లాడుతున్న ఎవి పుల్లారావు

ఎన్ సి ఇ ఆర్ టి పాఠ్య పుస్తకాలలో డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడం, విజ్ఞాన్ ప్రసార్ వంటి సైన్స్ సంస్థలను నిర్వీర్యం చేయటం, పరిశోధనలకి నిధులు కేటాయించకపోవడం వంటివి సైన్స్‌ని, శాస్త్రీయ దక్పథాన్ని విద్యార్థులకు, ప్రజలకు దూరం చేసే ప్రయత్నాలని వ్యతిరేకించాలని జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.వి.పుల్లారావు అన్నారు. జన విజ్ఞాన వేదిక ఒంగోలు నగర 17వ మహాసభలు శనివారం ఒంగోలు ప్రజా సంఘాల కార్యాలయంలో శనివారం నిర్వహించారు. జెవివి జిల్లా కార్యదర్శి బి.తిరుపతయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ మహాసభల ప్రారంభోపన్యాసంలో పుల్లారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఎ (హెచ్) ప్రకారం ప్రతి పౌరుడు శాస్త్రీయ ఆలోచనలు, మానవ విలువలు కలిగి వుండాలని, ఇందుకు పాలకులు కషిచేయాలన్నారు. అందుకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ తీరు ఉందని, ప్రజలు, విద్యార్థులలో శాస్త్రీయ దక్పథం పెంపోందించేందుకు కృషి చేయవలసిన కేంద్ర ప్రభుత్వం జ్యోతిష్యం, వాస్తు శాస్త్రం వంటి కోర్సులను ప్రవేశ పెట్టడం మేధావులు, విద్యావంతులు వ్యతిరేకించాలని ఆయన కోరారు. జెవివి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సమాజంలో పాతుకు పోయిన మూఢవిశ్వాసాలను నియంత్రించడంతో పాటు నిరక్షరాస్యత నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత, సైన్స్ ద్వారా సామాజిక న్యాయం వంటి లక్ష్యాలతో పనిచేస్తోందన్నారు. పాఠశాల విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకను వెలికి తీసేందుకు, రచనా శక్తిని పెంపొందించేందుకు 'విద్యార్థి చెకుముకి' సైన్స్ మాసపత్రిక ప్రచురిస్తున్నామన్నారు. జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ జయప్రకాశ్ మాట్లాడుతూ ఆగస్టు 12 ,13 తేదీలలో కనిగిరిలో జరుగనున్న జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా కోశాధికారి యు.భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు డిఎల్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లూరి వెంకటేశ్వరరావు, సాంబశివరావు పాల్గొన్నారు.

ఒంగోలు నగర నూతన కమిటీ ఎన్నిక :

శనివారం నిర్వహించిన జె.వి.వి ఒంగోలు నగర మహాసభలలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జె.వి.వి ఒంగోలు నగర గౌరవాధ్యక్షులుగా డాక్టర్ చాపల వంశీకష్ణ, అధ్యక్షులుగా యస్.వి.రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా యన్.టి.వెంకటేశ్, కోశాధికారిగా యన్.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా టి.వి.ఆర్ సుబ్బారావు, సి.హెచ్.లక్ష్మీ నారాయణ, డి.చంద్రశేఖర్ కె.పద్మశ్రీ, కార్యదర్శులుగా పి.సీతానాగలక్ష్మి, టి.రమణ, వై.వెంకటేశ్వరరావు, డి.శ్రీనివాసులు, డి.జోత్స్న లు ఎన్నికయ్యారు.

గజిటెడ్ ఆఫీసర్స్ రాష్ట్ర అధ్యక్షులుగా జివి నారాయణరెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్



జివి నారాయణరెడ్డి

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ గజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా జిల్లా పంచాయతీ అధికారి జివి నారాయణ రెడ్డి ఎన్నికయ్యారు. శనివారం విజయవాడలో నిర్వహించిన పంచాయతీ రాజ్ అధికారుల సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ గజిటెడ్ అధికారుల సంఘం కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా దేవరకొండ వెంకటరావు, రాష్ట్ర అధ్యక్షుడిగా జివి నారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కెఎన్‌వి ప్రసాద రావు, ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్‌గా జివి సూర్యనారాయణ, రాష్ట్ర కన్వీనర్‌గా నాతి బుజ్జి, కోశాధికారులుగా పి. నరేష్ కుమార్, ఏ.సుధాకర్, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నికయ్యారు.. కొత్త కార్యవర్గం రాష్ట్రంలోని జడ్పీ సిఈఒలు, డిప్యూటీ సిఇఒలు, డివిజనల్ అభివద్ధి అధికారులు, ఎంపిడిఒల సంక్షేమం కోసం పని చేయనుంది. ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ గజిటెడ్ అధికారుల సంఘం కొత్త కార్యవర్గాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా 250 మంది ఎంపీడీవోలకు డివిజనల్/ జిల్లా అధికారులుగా, 200 మందికి పంచాయితీ రాజ్ ఉద్యోగులకు ఎంపిడిఒలుగా పదోన్నతి ఇవ్వడం పట్ల రాష్ట్ర కార్యవర్గం ప్రభుత్వానికి కతజ్ఞతలు తెలియజేసింది. కొత్తగా ఏర్పాటు చేసిన డివిజనల్ అభివద్ధి అధికారి కార్యాలయాలకు శాశ్వత భవనాలు మంజూరు చేయాలని, ఎంపిడిఒ పోస్టును బ్లాక్ డెవలప్మెంట్ ఆఫీసర్ (బిడిఒ) గా మార్పు చేయాలని రాష్ట్ర కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరింది. ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ గజిటెడ్ అధికారుల సంఘం కొత్త రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన జివి నారాయణ రెడ్డిని జడ్పీ సిఇఒ బి జాలిరెడ్డి, మార్కాపురం, ఒంగోలు, కనిగిరి డిఎల్‌డిఒలు, మార్కాపురం, ఒంగోలు, కనిగిరి డిఎల్‌పిఒలు ఎంపిడిఒలు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

పేదలకు హక్కు కల్పిస్తామనడం
అసైన్డ్ చట్టం పీక నొక్కడానికే.....

ప్రజాశక్తి-సంతనూతలపాడు



సమావేశంలో మాట్లాడుతున్న వి వెంకటేశ్వర్లు

పేదల తలరాత మారుస్తామని, దళితుల జీవితాలను రైతుల స్థాయికి చేరుస్తామంటు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆర్భాటపు ప్రకటన పేదల పొట్ట కొట్టేదేనని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో శనివారం భూమి, భూ సంబంధిత సమస్యలు, ఉద్యమాల ఆవశ్యకత అనే అంశంపై ఆయన మాట్లాడుతూ ఇటీవల అసైన్డ్ చట్ట సవరణకు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించిందని అన్నారు. దీనిప్రకారం అన్యాక్రాంతమైన అసైన్డ్ భూమికి యాజమాన్య హక్కు ఎవరికి కల్పిస్తారో ప్రభుత్వమే చెప్పాలనీ ఆయన ప్రశ్నించారు. తరతరాలుగా పేదల సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని, కోనేరు రంగారావు కమిషన్ చెప్పినట్లు ప్రభుత్వ భూములు, బంజరు భూములను అర్హులైన పేదలకు పంచాలని, అందుకోసం రాబోయే కాలంలో ఉద్యమాలకు ప్రజల సిద్ధం చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు జాలా అంజయ్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నెరుసుల వెంకటేశ్వర్లు, కంకణాల ఆంజనేయులు, జిల్లా నాయకులు కేజీ మస్తాన్, పూసా వెంకటేశ్వర్లు, గుమ్మా బాలనాగయ్య, బడుగు వెంకటేశ్వర్లు, టి.ఏడుకొండలు, ఉబ్బా వెంకటేశ్వర్లు, కంకణాల వెంకటేశ్వర్లు, పి.శ్రీను, పట్టపు ప్రకాశం, అన్నవరపు శేషారావు, బి.జనార్ధన్ పాల్గొన్నారు.

గ్యాస్ క్రిమటోరియంను ప్రారంభించాలని ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరంలోని ఆర్టీసి డిపో పక్కన ఉన్న శ్మశాన వాటికలో నూతనంగా నిర్మించిన గ్యాస్ క్రిమటోరియంను వెంటనే ప్రారంభించాలని ఒంగోలు నగర అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి నగర అభివృద్ధి కమిటి అధ్యక్షులు మారెళ్ల సుబ్బారావు మాట్లాడుతూ గత ఏడాది రూ.63లక్షలతో గ్యాస్ క్రిమటోరింయను నిర్మించిన అధికారులు అదే ఏడాది జూన్ 9న అధికారికంగా ప్రారంభించారని వివరించారు. అయితే నేటికి అది వినియోగంలోకి రాలేదని తెలిపారు. వెంటనే దాన్ని వినియోగంలోకి తీసుకు వచ్చి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. పౌర సంఘాల సమాఖ్య కన్వీనర్ జి.రమేష్ మాట్లాడుతూ క్రిమటోరియం నిర్వహణ కోసం నగరపాలక సంస్థ ఎదురు చూస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. కార్యక్రమంలో నగర అభివృద్ధి కమిటి కోశాధికారి బత్తుల ముసలారెడ్డి, నాయకులు అబ్బూరి లక్ష్మీ నారాయణ, సూదన గుంట నరసింహారావు, పి నరసింహారావు, వేమూరి సుబ్బారావు, ఎం లక్ష్మీనారాయణ, ధర్నా కోటేశ్వరరావు, ఏ హరీష్, మోటుపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



క్రిమటోరియం వద్ద ధర్నా చేస్తున్న దృశ్యం